# డెవలప్మెంటల్ డిజబిలిటీస్ DD మాఫీ డివిజన్: సర్వీస్ సారాంశం

2024

NEBRASKA
Good Life. Great Mission.

# కమ్యూనిటీ ఇంటిగ్రేషన్

*క్రింద పేర్కొన్న సర్వీస్ నిర్వచనం మరియు పరిమితులలో అన్నీ వివరాలు మరియు ఆవశ్యకతలు చేర్చబడవు. సర్వీస్ ప్రమాణాలు, పరిమితులు, ప్రొవైడర్ రకాలు మరియు అర్హతలు మరియు రీయింబర్స్మెంట్ సమాచారం కోసం తగిన మెడిక్ఎయిడ్ HCBS DD మాఫీని చూడండి.*

## మాఫీ లభ్యత

కాంప్రహెన్సివ్ డెవలప్మెంటల్ డిజబిలిటీస్ (CDD) మాఫీ
డెవలప్మెంటల్ డిజబిలిటీస్ అడల్ట్ డే (DDAD) మాఫీ
ఫ్యామిలీ సపోర్ట్ మాఫీ (FSW)

## NFOCUS సర్వీస్ కోడ్‌లు

**కమ్యూనిటీ ఇంటిగ్రేషన్ - ఏజెన్సీ లేదా ఇండిపెండెంట్** 9845

## సర్వీస్ నిర్వచనం

కమ్యూనిటీ ఇంటిగ్రేషన్ అనేది ఒక నివాసయోగ్యమైన సర్వీస్, ఇది స్వీయ-సహాయం, ప్రవర్తన, సామాజీకరణ, మరియు అనుకూల నైపుణ్యాల బోధనను అందిస్తుంది. కమ్యూనిటీ ఇంటిగ్రేషన్‌ను కమ్యూనిటీలో నాన్-రెసిడెన్షియల్ ప్రదేశంలో అందిస్తారు.

## ప్రధాన నియమాలు

A. పాల్గొనేవారు తమ అవసరాల ఆధారంగా ప్రతి సర్వీసును ఎంచుకోవాలి.

1. సర్వీసులు స్వతంత్రతను మరియు కమ్యూనిటీలో కలిసిపోవడాన్ని మెరుగుపరచాలి; మరియు
2. ఎంచుకున్న మాఫీ సర్వీసులు మరియు వాటిని అందించే వారి గురించి పాల్గొనేవారి వ్యక్తిగత సపోర్ట్ ప్లాన్ (ISP)లో డాక్యుమెంట్ చేయాలి.

B. కమ్యూనిటీ ఇంటిగ్రేషన్‌లో ఇవి ఉంటాయి:

1. స్వతంత్రత మరియు వ్యక్తిగత ఎంపికలను మెరుగుపరచడానికి హాబిలిటేటివ్ కార్యకలాపాలు రూపొందించబడతాయి;
2. సంబంధాలను ఏర్పరచుకోవడం మరియు కమ్యూనిటీ సభ్యులతో సంభాషించే అవకాశాలను అందిస్తుంది; మరియు
3. రోజువారి జీవనం, ఆరోగ్య నిర్వహణ, మరియు పర్యవేక్షణ కార్యకలాపాలలో మద్దతు అందిస్తుంది.

C. కమ్యూనిటీ ఇంటిగ్రేషన్ అనేది హాబిలిటేటివ్ సర్వీస్ మరియు ఇందులో హాబిలిటేషన్ కార్యక్రమాలు చేర్చబడాలి. వ్యక్తిగత హాబిలిటేషన్ కార్యక్రమాలను తప్పక నిర్వహించాలి, మరియు సర్వీసును అందించే ప్రతిసారి డేటాను రికార్డ్ చేయాలి.

D. కమ్యూనిటీ ఇంటిగ్రేషన్‌లో ఈ క్రిందివి ఉంటాయి అయితే వీటికి మాత్రమే పరిమితం కాదు:

1. కమ్యూనిటీ గ్రూప్, చర్చ్ గ్రూప్, బుక్ క్లబ్, కార్డ్ క్లబ్ లేదా ఫిషింగ్ క్లబ్‌లో ఎలా చేరాలి మరియు పాల్గొనాలి అనే అంశాలను పాల్గొనేవారికి బోధించడం;
2. షాపింగ్‌కు, సంగీత కచేరికి, భోజనం చేయడానికి బయిటకు వెళ్ళడం, లేదా క్రీడల కార్యక్రమాలకు ఎలా హాజరు కావాలి అనే విషయాన్ని పాల్గొనేవారికి బోధించడం;
3. యానిమల్ షెల్టర్ లేదా మీల్స్ ఆన్ వీల్స్ వంటి వాలెంటీర్ కార్యకలాపాలలో ఎలా చేరాలి మరియు పాల్గొనాలి అనే విషయాన్ని పాల్గొనేవారికి నేర్పించడం;
4. ప్రజా రవాణా లేదా బైకును ఉపయోగిస్తూ కమ్యూనిటీలో ఎలా తిరగాలో పాల్గొనేవారికి నేర్పించడం.

E. ఈ సర్వీసులో కొంత భాగాన్ని వర్చువల్‌గా కూడా అందించవచ్చు, ఇందులో ఈ క్రింది వాటితో సహా, అయితే వీటికే పరిమితం కాకుండా ఉంటాయి:

1. వర్చువల్ క్యూయింగ్ మరియు వర్చువల్‌గా అందించగలిగే ఇతర మద్దతులతో పాల్గొనేవారి అవసరాలను తప్పక తీర్చాలి;
2. బేసిక్ మరియు ఇంటర్మీడియెట్ ఫండింగ్ టైర్‌లో పాల్గొనేవారికి అందుబాటులో ఉంటాయి;
3. ప్రతివారం అందించే కమ్యూనిటీ ఇంటిగ్రేషన్‌ను గరిష్ఠంగా వ్యక్తిగతంగా అందించాలి;
4. వారంలో వర్చువల్‌గా అందించే మద్ధతుల పని గంటలు అన్నీ కలిపి 10 గంటలు మించకూడదు; మరియు
5. ఈ 10 గంటలు డే సర్వీస్‌లు, వారానికి అందించే 35 గంటల క్యాప్‌లో చేర్చబడతాయి.

F. కమ్యూనిటీ ఇంటిగ్రేషన్‌లో ఈ క్రింది పరిమితులు ఉంటాయి:

1. కమ్యూనిటీ ఇంటిగ్రేషన్ సర్వీసును అందిస్తున్న సమయంలో, పాల్గొనే వ్యక్తి చెల్లించే లేదా చెల్లించని పనులు చేయకపోవచ్చు అయితే ఇతరులు ఈ పనికి చెల్లింపును పొందుతారు, కానీ వారు కనీస డబ్బును సంపాదించగలిగే వాలంటీర్ కార్యకలాపాలలో మరియు హాబీలలో పాల్గొనవచ్చు.
2. కమ్యూనిటీ ఇంటిగ్రేషన్ సర్వీసును అందిస్తున్న సమయంలో, కమ్యూనిటీ సభ్యులతో కలిసే అవకాశం తక్కువగా లేదా అసలు లేని వ్యాన్ రైడ్‌లు లేదా ఖాళీ పార్కులకు వెళ్ళడం వంటి నాన్-ఇంటిగ్రేటెడ్ కార్యకలాపాల కోసం ప్రొవైడర్ బిల్ చేయలేరు.
3. కమ్యూనిటీ ఇంటిగ్రేషన్ కోసం ఒక వారంలో బిల్ చేసే సమయంలో ఎక్కువ భాగం కమ్యూనిటీలో నిర్వహించబడాలి.
4. పాల్గొనే వ్యక్తి కమ్యూనిటీ ఇంటిగ్రేషన్‌ను ఇతర డే సర్వీసులతో కలిపి పొందవచ్చు, అయితే మొత్తంగా అన్నీ వారానికి 35 గంటలను మించరాదు. సోమవారం ఉదయం 12:00 నుండి ఆదివారం రాత్రి 11:59 వరకు ఒక వారంగా నిర్వచించబడుతుంది. ఇతర డే సర్వీసులు:

    a. అడల్ట్ డే;
    b. బిహేవియరల్ ఇన్-హోమ్ హాబిలిటేషన్;
    c. డే సపోర్ట్‌లు;
    d. మెడికల్ ఇన్-హోమ్ హాబిలిటేషన్;
    e. ప్రీవొకేషనల్;
    f. చిన్న సమూహాల వొకేషనల్ సపోర్ట్;
    g. సపోర్టెడ్ ఎంప్లాయ్‌మెంట్ - ఇండివిడ్యుయల్;
    h. సపోర్టెడ్ ఎంప్లాయ్‌మెంట్ - ఫాలో-ఎలాంగ్; మరియు
    i. వొకేషనల్ రీహాబిలిటేషన్ జాబ్ సీకింగ్ మరియు జాబ్ కోచింగ్.

5. కమ్యూనిటీ ఇంటిగ్రేషన్ ఈ క్రింది వాటితో సహా పబ్లిక్ ఎడ్యుకేషన్ ద్వారా లభించే ఏదైనా సర్వీస్ లేదా సర్వీసులో భాగంగా ఉండదు:

    a. ఆఫ్టర్-స్కూల్ పర్యవేక్షణ మరియు ఎండాకాలం విరామాలు, షెడ్యూల్ చేసిన స్కూల్ సెలవులు, మరియు టీచర్ ఇన్-సర్వీసు వంటి స్కూల్ సెషన్ లేని సమయాల్లో పగటిపూట సర్వీసులతో సహా స్థానిక స్కూల్ డిస్ట్రిక్ట్ కార్యక్రమాలు;
    b. ఎంచుకున్న స్కూల్ (పబ్లిక్, ప్రైవేట్, లేదా హోమ్)తో సంబంధం లేకుండా పాల్గొనే వారి కోసం స్థానిక స్కూల్ డిస్ట్రిక్ట్ ఏర్పాటు చేసిన స్కూల్ గంటలలో; మరియు
    c. అందించే లేదా లభించే విద్యా సర్వీసుల గంటలు, వారానికి 35 గంటల డే సర్వీసుల మొత్తంలో చేర్చబడతాయి.

6. కమ్యూనిటీ ఇంటిగ్రేషన్‌ను అందుకుంటున్న పాల్గొనేవారు చైల్డ్ డే హాబిలిటేషన్‌ను అందుకోలేరు.
7. ఈ సర్వీస్ మెడిక్‌ఎయిడ్ ద్వారా అందించే ఇతర సమాన సర్వీసులతో ఓవర్‌ల్యాప్, భర్తీ, లేదా డూప్లికేట్ కాకూడదు.

G. పాల్గొనేవారు క్రిటికల్ కేర్ కోసం ఆసుపత్రిలో చేరినప్పుడు కమ్యూనిటీ ఇంటిగ్రేషన్‌ను ఆసుపత్రిలో అందించవచ్చు.

1. పాల్గొనేవారు ఆసుపత్రిలో ఉన్నప్పుడు వారి అవసరాలను తీర్చడానికి మరియు వారు తిరిగి ఇంటికి సజావుగా వెళ్ళడంలో సహాయపడటానికి మద్ధతులు రూపొందించబడతాయి.
2. పాల్గొనేవారు తమ ప్రస్తుత స్వతంత్రత స్థాయిని నిర్వహించడంలో సహాయపడే బోధన నైపుణ్యాలు, అవసరమైన విధంగా ప్రవర్తన మద్ధతును అందించడం, మరియు పాల్గొనేవారు ఆసుపత్రిలో ఉన్నప్పుడు వారి చికిత్స మరియు రికవరీలో సహాయపడే రోజువారి జీవన కార్యకలాపాలలో మద్ధతును అందించడం వంటివి మద్ధతులలో ఉంటాయి.
3. మద్ధతులలో ఆసుపత్రి సిబ్బంది నిర్వహించే ఆరోగ్య నిర్వహణ కార్యకలాపాలు, చికిత్సలు, ప్రక్రియలు, ఔషధాలు అందించడం లేదా పద్ధతులు వంటివి ఉండవు.
4. ఈ సర్వీసును ఆసుపత్రిలో అందించినప్పుడు మరియు పాల్గొనేవారు ఆసుపత్రి నుండి బయటకు వచ్చిన్నపుడు ఈ వ్యక్తి-కేంద్రీకృత సర్వీస్ ప్రణాళిక నవీకరించబడుతుంది.

## ప్రొవైడర్ ఆవశ్యకతలు

*క్రింద పేర్కొన్న సమాచారంలో ప్రొవైడర్‌ల ఆవశ్యకతలు అన్నీ చేర్చబడలేదు. ఈ నిర్దిష్ట DD సర్వీస్‌ల ప్రొవైడర్‌ల గురించి సాధారణ సమాచారం కోసం ఉద్దేశించబడింది.*

A. మాఫీ సర్వీసుల ప్రొవైడర్‌లు అందరూ:

   1. మెడిక్ఎయిడ్ ప్రొవైడర్ అయ్యి ఉండాలి;
   2. నెబ్రాస్కా అడ్మినిస్ట్రేటివ్ కోడ్ మరియు నెబ్రాస్కా స్టేట్ చట్టాలకు వర్తించే అన్నీ శీర్షికలకు అనుగుణంగా ఉండాలి;
   3. మెడిక్ఎయిడ్ విభాగం మరియు దీర్ఘ-కాల సంరక్షణ సర్వీస్ ప్రొవైడర్ ఒప్పందంలో వివరించిన ప్రమాణాలను పాటించాలి;
   4. అభ్యర్థించినప్పుడు DHHS శిక్షణలను పూర్తి చేయాలి; మరియు
   5. యూనివర్సల్ జాగ్రత్తలను తీసుకోవాలి.

B. కమ్యూనిటీ ఇంటిగ్రేషన్‌ను DD ఏజెన్సీ ప్రొవైడర్ లేదా స్వతంత్ర ప్రొవైడర్ అందించవచ్చు.

   1. DD ఏజెన్సీ ప్రొవైడర్ అనేది DD సర్వీసులను అందించడానికి మెడిక్ఎయిడ్ ప్రొవైడర్‌గా నమోదు చేసుకున్న మరియు DHHS ద్వారా ధృవీకరణ పొందిన కంపెనీ మరియు ఇది ఈ క్రింది బాధ్యతలను కలిగి ఉంటుంది:

      a. పాల్గొనేవారితో కలిసి పని చేసే ఉద్యోగులను నియమించడం మరియు పర్యవేక్షించడం;
      b. అర్హతలు, అనుభవం మరియు ప్రదర్శించిన సామర్థ్యాల ఆధారంగా సిబ్బందిని నియమించడం;
      c. అవసరమైన సంరక్షణ స్థాయిని అందించడానికి సిబ్బందికి అర్హత ఉండేలా శిక్షణను అందించడాన్ని నిర్ధారించాలి;
      d. శిక్షణ ప్రణాళికలు DHHSకు అందుబాటులో ఉంచడానికి అంగీకరించాలి;
      e. సర్వీసుల తగినంత లభ్యత మరియు నాణ్యతను నిర్ధారించాలి; మరియు
      f. ఇతర అడ్మినిస్ట్రేటివ్ విధులు.

   2. DD స్వతంత్ర ప్రొవైడర్ మెడిక్ఎయిడ్ ప్రొవైడర్‌గా నమోదు చేసుకున్న వెండర్ లేదా వ్యక్తి అయ్యి ఉండాలి మరియు పాల్గొనేవారిచే నియమించబడాలి.

      a. తమ ప్రొవైడర్‌ను నియమించుకునే మరియు పర్యవేక్షించే బాధ్యత పాల్గొనేవారిది.

C. కమ్యూనిటీ ఇంటిగ్రేషన్ స్వీయ-నిర్దేశం కావచ్చు.
D. పాల్గొనేవారి సంరక్షకుడు లేదా ఇతర చట్టబద్ధంగా బాధ్యత ఉన్న వ్యక్తి కాని, ఇతర ఆవశ్యకతలను అన్నిటినీ అందుకునే ఒక పాల్గొనేవారి బంధువు కమ్యూనిటీ ఇంటిగ్రేషన్‌ను అందించవచ్చు.

## రేట్లు

A. కమ్యూనిటీ ఇంటిగ్రేషన్ పాల్గొనేవారి వార్షిక స్వతంత్ర బడ్జెట్ మొత్తం నుండి కొనుగోలు చేయాలి.
B. కమ్యూనిటీ ఇంటిగ్రేషన్ రేట్లు గంటల ప్రకారం రీయింబర్స్ చేయబడుతుంది.

C. రవాణా ఖర్చు:

1. కమ్యూనిటీ ఇంటిగ్రేషన్ రేటులో ఇది చేర్చబడుతుంది;
2. కమ్యూనిటీ ఇంటిగ్రేషన్ ప్రారంభమయ్యే చోటుకు వెళ్ళడానికి అయ్యే రవాణా ఖర్చు రేటులో చేర్చబడదు; మరియు
3. కమ్యూనిటీ ఇంటిగ్రేషన్ ముగిసే చోట నుండి తిరిగి వెళ్ళడానికి అయ్యే రవాణా ఖర్చు రేటులో చేర్చబడదు.

D. DD రేట్లు DD ప్రొవైడర్ వెబ్‌పేజీపై జాబితా చేయబడతాయి.

1. ఒక సమయంలో కేవలం ఒక ఫీజు షెడ్యూల్ మాత్రమే అమలులో ఉంటుంది.
2. ప్రతి షెడ్యూల్‌కు ప్రారంభ తేదీ ఉంటుంది; ఫీజు షెడ్యూల్ ఇకపై చెల్లుబాటు కానప్పుడు ముగింపు తేదీ జోడించబడుతుంది.